APTEL /26/A1193


# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA
కావలెను
ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పనిచేయుటకు
జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్స్, రిపోర్టర్స్ కావలెను
సంప్రదించవలసిన నెం:
9696571571
GK Media Broadcasting Network

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 3 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 వెల : 05/-



## వినుకొండలో భూ ప్రకంపనలు

పల్నాడు జిల్లా, (ఫిబ్రవరి 19) : వినుకొండలో భూ ప్రకంపనలు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. ఇవాళ(గురువారం) తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో వినుకొండతో పాటు నడిగడ్డ, దర్శి పరిసర ప్రాంతాల్లో కొన్ని సెకండ్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు ఏం జరుగుతుందో అని భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 3.5గా నమోదైనట్లు జాతీయ భూకంప పరిశోధన కేంద్రం వెల్లడించింది. భూకంప కేంద్రం వినుకొండకు వాయవ్య దిశలో 20 కిలోమీటర్ల దూరంలో, భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ధ్రువీకరించింది. అదృష్టవశాత్తూ ఈ ప్రకంపనల వల్ల ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని సంబంధిత అధికారులు చెప్పారు.



అమరావతి అభివృద్ధికి

## మరో అడుగు

### కొత్త సంస్థలకు భూములు కేటాయించిన ప్రభుత్వం

అమరావతి, (ఫిబ్రవరి 19) : ఏపీ మంత్రి నారాయణ నేతృత్వంలో సీఆర్డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై ఇవాళ (గురువారం) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా భూ సమస్యల పరిశీలన, రాజధానిలో పలు సంస్థలకు భూ కేటాయింపులు, కొత్తగా వచ్చే సంస్థలకు భూ కేటాయింపులు, ప్రపంచ స్థాయి సంస్థలను అమరావతికి తీసుకురావడం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. అమరావతిలో కొత్తగా 7 సంస్థలకు భూ కేటాయింపులు

మిగతా 2లో...

# ఢిల్లీకి చంద్రబాబు

## ఏఐ ఇంపాక్ట్ సదస్సులో కీలక ఒప్పందాలు!

- ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఐబీఎం, ఐఐటీ మద్రాస్, ఎన్విడియా వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు
- 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీలో నైపుణ్య శిక్షణ
- కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్న చంద్రబాబు

(ఫిబ్రవరి 19) : ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక పర్యటన చేపట్టనున్నారు. రేపు (ఫిబ్రవరి 20) ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి, యువతకు నైపుణ్య శిక్షణకు మార్గం సుగమం చేసేలా పలు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు (ఎంఓయూలు) చేసుకోనున్నారు. ఈ సదస్సులో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు



2లో



కర్రెగుట్టల్లో

## భారీ ఎన్‌కౌంటర్..

### ఐదుగురు మావోలు హతం..

రాయపూర్, (ఫిబ్రవరి 19) : ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో

2లో



వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డికి

## ఏసీబీ కోర్టు నోటీసులు..

విజయవాడ, (ఫిబ్రవరి 19) : ఇన్నర్ రింగ్ రోడ్డు అక్రమాల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఏసీబీ కోర్టు ఇవాళ (గురువారం) నోటీసులు జారీ చేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో

2లో

తిరుమల లడ్డూ కల్తీపై వైసీపీ నేతలు

# చెప్పింది అబద్ధం

2లో

➤ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, (ఫిబ్రవరి 19) : వైసీపీపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. మూడు రోజుల నుంచి సంబంధం లేని విషయాలు తీసుకువచ్చి సభా సమయాన్ని వైసీపీ సభ్యులు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. శాసనమండలిలో తిరుపతి లడ్డూలో కల్తీ జరుగలేదని వైసీపీ నాయకులు చెప్పింది అబద్ధమని మంత్రి ఆరోపించారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చ జరపాలంటే ముందు వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని మాజీ టీటీడీ చైర్మన్లు వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి స్పష్టంగా చెప్పారని

- రాష్ట్రవ్యాప్తంగా 5.6 లక్షల మందికి పైగా విద్యార్థుల హాజరు
- ఏఐ కెమెరాల నిఘాతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- పరీక్షా కేంద్రాలను సందర్శించిన విద్యాశాఖ మంత్రి
- మార్చి 2 వరకు కొనసాగనున్న పరీక్షలు

## ఒడిశాలో ముందే మొదలైన

### పదో తరగతి పరీక్షలు



సాధారణంగా మార్చి లేదా ఏప్రిల్‌లో జరిగే పదో తరగతి పరీక్షలు ఒడిశాలో ముందుగానే ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాడు పదో తరగతి వార్షిక పరీక్షలు మొదలయ్యాయి. కట్టుదిట్టమైన భద్రత, నిఘా నడుమ ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. మొత్తం 3,082 కేంద్రాల్లో 5.61 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఒడిశా సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు పటిష్ట చర్యలు చేపట్టింది. ఇందుకోసం మూడంచెల స్క్వాడ్ వ్యవస్థను ఏర్పాటు చేసింది.

2 పేజీలో

## సాక్షి మీడియాకు డిప్యూటీ స్పీకర్ రఘురామ లీగల్ నోటీసులు



అమరావతి, (ఫిబ్రవరి 19) : సాక్షి మీడియాకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లీగల్ నోటీసులు జారీ చేశారు. తనకు వ్యతిరేకంగా కథనాలు రాయడంతోపాటు తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కథనాలు ఉంటున్నాయంటూ నోటీసులు పంపారు. ఈరోజు (గురువారం) ఇందిరా టెలివిజన్ ఎండీ వైఎస్ భారతి రెడ్డి, ఎడిటర్, బ్యూరో చీఫ్, బోర్డు డైరెక్టర్లతో సహా సాక్షి మీడియా ప్రతినిధులకు లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులను న్యాయవాది ఉమేశ్ చంద్ర జారీ చేశారు.

తనకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో రఘురామ డిమాండ్ చేశారు. లేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా పరిహారంగా రూ.కోటి చెల్లించాలని, ఆ మొత్తాన్ని అమరావతి రైతులకు ఇవ్వాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

## నకిలీ మద్యం కేసు..

### నిందితులకు రిమాండ్ పొడిగింపు



విజయవాడ, (ఫిబ్రవరి 19) : నకిలీ మద్యం తయారీ కేసులో నిందితుల రిమాండ్ గడువుని విజయవాడ ఎక్సైజ్ కోర్టు పొడిగించింది. రిమాండ్ గడువుని మార్చి 5వ తేదీ వరకు పొడిగిస్తూ కోర్టు

- మిగతా 2లో...

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# ఢిల్లీకి సీఎం చంద్రబాబు.. ఏఐ ఇంపాక్ట్ సదస్సులో కీలక ఒప్పందాలు!

చరిత్రాత్మక ఒప్పందాలకు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వంటి భవిష్యత్ సాంకేతికతల్లో నైపుణ్యాలు కల్పించేందుకు దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే, ఏఐ, క్వాంటం టెక్నాలజీలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు యూనిసీసీ సంస్థతో కలిసి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ సంస్థతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ కోసం ఐఐటీ మద్రాస్‌తోనూ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకోనుంది. ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై కూడా ఈ సదస్సులో కీలక ప్రకటన చేయనున్నారు.

ఉదయం 9:30 గంటలకు జరిగే ప్లీనరీ సెషన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి కృత్రిమ మేధస్సు అంశంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ వంటి కంపెనీల అధిపతులతోనూ ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చలు జరుపుతారు.

ఈ సాయంత్రం జైపూర్ కు!

కాగా, ఢిల్లీ పర్యటనకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ సాయంత్రం జైపూర్ వెళ్లనున్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్, ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ వివాహ వేడుకకు హాజరై, రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం జైపూర్ నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకొని ఏఐ సదస్సులో పాల్గొంటారు.

# అమరావతి అభివృద్ధికి మరో అడుగు.. కొత్త సంస్థలకు భూములు కేటాయించిన ప్రభుత్వం

చేశామని స్పష్టం చేశారు. 11 సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేశామని పేర్కొన్నారు. బ్యాంక్ ఉద్యోగుల నివాసాల కోసం భూ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్‌కు రెండు ఎకరాలు కేటాయించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్, గుమ్మిడి సంధ్యారాణి హాజరయ్యారు.

# పేదవారికి ఆర్థికంగా తోడ్పాటు




ఫిబ్రవరి 19,(పెనమలూరు): ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపకరిస్తుంది అని పెనమలూరు ఎమ్మెల్యేబోడె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారని తెలుగుదేశం పార్టీ నాయకులు రావెళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పెనమలూరు నియోజకవర్గం పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మందికి సుమారు 17 లక్షల 54 వేల 150 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యేబోడె ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద బడుగు వర్గాల ప్రజలు హాస్పిటల్కు వెళ్లి నగదు చెల్లించిన పేదవారికి అండగా ఉండాలని ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం ద్వారా ఆయా వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని గడచిన 20 నెలల కాలంలో 1400 మందికి 12 కోట్ల 96 లక్షల 66 వేల రూపాయలు మేర పేదవారికి సీఎంఆర్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం ఎంతో సంతోషంగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి యోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అనుమోలు ప్రభాకర్ రావు మారుపూడి ధన కోటేశ్వరరావు కోయా ఆనంద ప్రసాద్ యార్లగడ్డ సుచిత్ర దోనేపూడి రవికిరణ్ సంగెపు రంగారావు పీత గోపీచంద్ గణేష్ ఏకుల విజయేంద్ర అబ్రహం వెలగపూడి శంకర్ బాబు కుర్ర నరేంద్ర సొంటి శివరాం ప్రసాద్ తుమ్మల రామ్ కుమార్ జంపాని వెంకటేశ్వరరావు తుమ్మలపల్లి హరికృష్ణ కొండ ప్రవీణ్ కుమార్ కలపాల మల్లేశ్వరరావు పామర్తి శ్రీనివాసరావు గంట పూర్ణచంద్రరావు రంప శ్రీనివాసరావు చేబత్తిన శివన్నారాయణ అనగాని శివరామకృష్ణ కొల్లూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి సంరక్షణ, పోషణకు బాధ్యత వహించాలి -జిల్లా కలెక్టర్



ఫిబ్రవరి 19(మచిలీపట్నం): గురువారం కలెక్టరేట్లో ఛాంబర్ నందు దత్తత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న విశాఖపట్నం కి చెందిన గోపాల్ రఘు కుమార్,రాధిక మణి దంపతులకు కేంద్ర ప్రభుత్వ దత్తత అధీకృత సంస్థ (కారా) అనుమతి లభించటంతో చిన్నారిని వారికి దత్తత ఇవ్వటం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గన్నవరం మండలం బుద్ధవరం శిశుగృహాలో ఆశ్రయం పొందుతున్న చిన్నారిని దత్తతు ఇవ్వటం జరిగిందని తెలిపారు. అనంతరం దత్తతు తీసుకున్న దంపతులని అభినందించి ఇకపై చిన్నారి సంరక్షణ బాధ్యత పూర్తిగా వారిపై ఉందన్నారు.ఈ కార్యక్రమం లో ఐసీడీఎస్ పీడీ ఎంఎన్ రాణి,నోడల్ అధికారి భానుమతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్.. ఐదుగురు మావోలు హతం..

అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి.

మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# ఒడిశాలో ముందే మొదలైన పదో తరగతి పరీక్షలు

పరీక్షా కేంద్రాలు, నోడల్ సెంటర్లపై 24 గంటల నిఘా ఉంచారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కెమెరాలతో ప్రశ్నాపత్రాల సీల్ తెరవడం నుంచి పరీక్ష గదుల్లోని కార్యకలాపాల వరకు ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తున్నారు. ప్రత్యేక తనిఖీ బృందాలు కూడా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శిస్తున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, విద్యాశాఖ మంత్రి నిత్యానంద గోండ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇది కేవలం విద్యాపరమైన మూల్యాంకనం మాత్రమే కాదని, విద్యార్థుల సహనం, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి నిజమైన పరీక్ష అని సీఎం అన్నారు. మానసిక ఒత్తిడి లేకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యమిచ్చామని చెప్పిన మంత్రి గోండ్, భువనేశ్వర్‌లోని యూనిట్-1 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు.

గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమైన తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని అధికారులు తెలిపారు. ఈ పరీక్షలు మార్చి 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

# తిరుమల లడ్డూ కల్తీపై వైసీపీ నేతలు చెప్పింది అబద్ధం

మంత్రి గుర్తు చేశారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని అన్ని నివేదికలు నిర్ధారించాయని, అందుకే కూటమి ప్రభుత్వం పాత టెండర్లను రద్దు చేసి కొత్త టెండర్లను పిలిచిందని మంత్రి వివరించారు. కొత్త టెండర్లలో కిలో నెయ్యి 650 రూపాయలకు ఇచ్చారని చెప్పారు. కిలో నెయ్యి 350 రూపాయలకు ఎక్కడ ఇచ్చారో వైసీపీ సభ్యులు చూపించాలని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. హెరిటేజ్ డైరీ.. ఉన్నత ప్రమాణాలకు పెట్టింది పేరన్నారు మంత్రి. చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కుటుంబం సభ్యులకు అప్పగించారని తెలిపారు. ప్రభుత్వం నుంచి హెరిటేజ్‌తో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని పాలసీ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. కల్తీ నెయ్యి మీద చర్చకు అనుమతి ఇవ్వాలంటే, కల్తీ జరుగలేదని చెప్పిన వైసీపీ నాయకులు ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చీజ్ ప్యాకెట్ చూపించి నెయ్యి ప్యాకెట్ అని చెప్పడం దుర్మార్గమని మండిపడ్డారు. నెయ్యి కల్తీ కాలేదని చెబుతున్న వైసీపీ మాటలన్నీ కల్తీ మాటలే అని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు.

# నకిలీ మద్యం కేసు..

ఆదేశాలు జారీ చేసింది. ఇవాళ (గురువారం) సిట్ అధికారులు నకిలీ మద్యం తయారీ కేసు నిందితులను కోర్టులో హాజరుపరిచారు. విజయవాడ, నెల్లూరు, మదనపల్లె జైళ్లలో రిమాండ్ ఖైదీలుగా ఉన్న 10 మంది నిందితులను కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయస్థానంలో హాజరుపరిచారు. బెయిల్‌పై ఉన్న వారిలో.. 12 మంది నిందితులు కోర్టుకు హాజరయ్యారు. అయితే జోగి రమేశ్, జోగి రాము.. ఈ విచారణకు హాజరుకాకుండా గైర్హాజరు పిటిషన్‌ని దాఖలు చేశారు.

ఏపీ మద్యం కుంభకోణం కేసు విచారణ వాయిదా..

మరోవైపు ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. నిందితులు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప బెయిల్ పిటిషన్లపై విచారణని విజయవాడ ఏసీబీ కోర్టు ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఏసీబీ కోర్టు నోటీసులు..

నిందితులుగా.. అప్పటి ప్రతిపక్షనేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ తదితరులు ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసు మూసివేస్తున్నట్లు ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్ విచారణలో భాగంగా.. కేసులో ఫిర్యాదుదారుగా ఆళ్ల రామకృష్ణారెడ్డి ఉన్నారు. ఈ కేసులో ఆయనకి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలపాలని నోటీసుల్లో ఏసీబీ కోర్టు తెలిపింది.

# గ్రేస్ గార్డెన్ లో ఉచిత కంటి వైద్య క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు









ఫిబ్రవరి 19(గుడివాడ) గ్రేస్ గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ అధ్యక్షులు రెవరెండ్ బర్నబాస్ సజ్జా సారథ్యంలో గుడివాడ పట్టణ పరిసర ప్రజల కోసం ఉచిత వైద్య మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ఫిబ్రవరి 18, 19 తేదీలలో బుధ, గురువారాలు ఉదయం మ10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గుడివాడలోని గ్రేస్ గార్డెన్స్, బైపాస్ రోడ్ వద్ద నిర్వహించబడింది. అనేక ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఉచిత కంటి పరీక్షలతో పాటు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ మరియు గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం జరుగింది. సీనియర్ రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. చిన్నబాబు సుంకవల్లి పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈవిధంగా శిబిరంలో రాండమ్ బ్లడ్ చెక్, బి.పి., బి.యూ.వి., మామోగ్రఫీ, పాప్ స్మియర్, నోటి పరీక్ష, క్లినికల్ పరీక్ష, ఎక్స్-రే, ఈసీజీ, హెచ్.పి.వి. వంటి పలు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ముందస్తుగా క్యాన్సర్ గుర్తింపు కోసం ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలుపగా ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు లోయ ఈశ్వరరావు,పలువురు దేవుని సేవకులు, జర్నలిస్టులు, సంఘవిశ్వాసులు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు

# నిరుద్యోగ యువకులు జాబ్ మేళాను సద్వినియోగ పరుచుకోవాలి

ఫిబ్రవరి 19(పెనమలూరు):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ వారి సహకారంతో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ నాయకత్వంలో యువనేత బోడె వెంకట్రామ్ ఆధ్వర్యంలో 21 వ శనివారం ఉదయం 9 గంటలకు తాడిగడప 100 అడుగుల రోడ్ కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించబడే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు రావెళ్ల వరుణ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

కావలసిన డాక్యుమెంట్లు

1 రెజ్యూమ్ జిరాక్స్ కాపీలు
2 సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు
3 ఆధార్ కార్డు
4 పాన్ కార్డు
5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు

రిజిస్ట్రేషన్ కొరకు గౌరవ ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించగలరు. వివరములకు ఫోన్ నెంబర్లు7981368429 8885159008 9676708041 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు. వ విద్యా అర్హతలు:ఎస్ ఎస్ సి ఇంటర్ ఐటిఐ డిప్లొమా డిగ్రీ బీటెక్ పీజీ వయస్సు 18-35 సంవత్సరాలు జీతం:12000/-40000/ఈ జాబ్ మేళాలో యాక్సిస్ బ్యాంక్ జోయాలుకాస్ టాటా ఎలక్ట్రానిక్స్ ముత్తూట్ ఫైనాన్స్ సంతోష్ మారుతి ఇన్స్టామార్ట్ బజాజ్ కాపిటల్ స్విగ్గి హేటిరో తదితర కంపెనీలు పాల్గొంటాయి కాబట్టి నిరుద్యోగ యువకులు జాబ్ మేళాను సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా కోరడమైనది

## వైయస్ షర్మిల రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా మైనార్టీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి



నేటి శుభోదయ :మార్కాపురం పట్టణంలో రాజకీయ వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. వైయస్ షర్మిల రెడ్డి చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర సందర్భంగా జిల్లాకు విచ్చేసిన ఆమెను ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. నిన్న నిర్వహించిన సభకు ప్రజల నుంచి మంచి స్పందన లభించగా, ఈరోజు తిరుగు ప్రయాణంలోనూ నాయకులు, కార్యకర్తలు ఆమెకు సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మైనార్టీ హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని డాక్టర్ మహబూబ్ వలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ రెహనా బాను, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, షేక్ అల్తాఫ్, షేక్ ఖాసిం, షేక్ నాగూర్ భాష తదితర నాయకులు పాల్గొన్నారు

## వేసవి నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక నిధులు కేటాయించడి

### - సి ఆర్ డి ఏ సంపత్ కుమార్ ను కోరిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 19 (నేటి శుభోదయ ప్రతి నిధి కోసనం ప్రేమకిరణ్) : తన నియోజకవర్గం కోసం ప్రజాసేవలో నిరంతరం సేవ చేస్తున్న ఎమ్మెల్యే చింతలపూడి నుంచి అమరావతి అసెంబ్లీ వరకు చింతలపూడి నియోజకవర్గానికి నిధులు తీసుకురావడానికి ఆయన స్పీడ్‌కు బ్రేకులే లేవు యువకుడు వేగం ఉత్సాహం అంకితభావం పనితీరు అందరికీ ఆశ్చర్యం ఆయన నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధికి ఫిదా అవుతున్న ప్రజలు నియోజకవర్గ పనితీరులో మార్పులతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్ నియోజకవర్గాన్ని విజయం వైపు పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే ప్రజల మధ్యే నాయకత్వం మరోపక్క దూసుకుపోతున్న పని తీరు రాజకీయ నాయకుల పర్యటనలు సాధారణంగా ఒకటి లేదా రెండు కార్యక్రమాలకు మాత్రమే ఉంటాయి కానీ చింతలపూడి శాసనసభ్యులు మాత్రం ఒకపక్క అసెంబ్లీ నిర్వహిస్తున్నప్పటికీ మరోపక్క అమరావతి వెళ్లిన కార్యకర్తలతో మమేకం అవుతూ మరొ పక్క నియోజకవర్గానికి గతంలో స్థానికంగా గెలిచిన ఎమ్మెల్యేలు ఎవరు చేయలేని పనులు తన నియోజకవర్గానికి కావలసిన నిధులు సమకూర్చడంలో ప్రజల్లో మంచి మార్కులు సంపాదించుకున్న చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఇంకా వివరాలు లోకి వెళ్తే రానున్న వేసవి దృష్ట్యా చింతలపూడి జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలకి త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మున్సిపల్ డైరెక్టర్ సంపత్ కుమార్ ను కోరారు సి ఆర్ డి ఏ కార్యాలయంలో ఆయన కలసి పలు అంశాలపై చర్చించారు రెండు మున్సిపాలిటీలలో మురికి నీటిపారుదల వ్యవస్థ మెరుగుపరచడం కోసం చర్యలు చేపట్టాలని కోరారు చింతలపూడి నగర పంచాయతీ లో వార్డు సచివాలయ సిబ్బంది కేటాయింపుల విషయంలో స్పష్టత ఇవ్వాలని రోషన్ కుమార్ కోరారు

## బాలికల జూనియర్ కళాశాలలో ఎగ్జామినేషన్ ప్యాడ్లు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ ముండ్లపూడి శరత్ - నవీన్




ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 19 (బేతురంగ , నేటి శుభోదయ) జగ్గయ్యపేట పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినులకు గండ్రాయి గ్రామ మాజీ సర్పంచ్ ముండ్లపాటి శరత్ మరియు జగ్గయ్యపేట సెంట్రల్ స్కూల్ ఉపాధ్యాయుడు ముండ్లపాటి నవీన్ కళాశాల బాలికలకు ఎగ్జామినేషన్ ప్యాడ్స్ ను అందజేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోవు ఎగ్జామ్స్ మంచిగా చదువుకొని కళాశాలకు మంచి పేరు తెచ్చే విధంగా అందరూ మంచి మార్కులతో పాస్ అవ్వాలని ప్రైవేట్ కళాశాలలకు దీటుగా గవర్నమెంట్ కళాశాలలు ఉన్నాయనే విధంగా ఎగ్జామ్స్ లో పాస్ అయి అందరి ప్రశంసలు పొందాలని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. హేమా మాధవి మరియు అధ్యాపక బృందం పాల్గొని దాతలకు అభినందనలు తెలియజేశారు

## ఆశా కార్యకర్తలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు జీతాలు పెంచాలి

### - ఉద్యోగ భద్రత కల్పించి పని బారం తగ్గించాలి

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందా మర్రై




నేటి శుభోదయ. చిత్తూరు జిల్లా నగిరి: ఈరోజు నియోజకవర్గ ముఖ్యుల అశ కార్మికులు సమావేశం ఆ యూనియన్ నాయకులు విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెందమార్రై మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగు తున్నందున సందర్భంగా జీతాలు పెంచాలని కోరారు. 2018లో అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారి జీతాలు పెంచడం జరిగింది ఆ తర్వాత జీతాలు పెంచలేదు అనేక పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు స్పందించలేదు కావున ఇప్పటికైనా మీరు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలు రోజు గ్రామాల్లో ప్రజల యొక్క ఆరోగ్య సమస్యలను గుర్తించి వారిని చైతన్యపరిచి ఆరోగ్య పరంగా చైతన్యపరిచి ప్రజలను కాపాడుతున్నాను. గర్భవతులను గుర్తించి వారికి నిరంతరం పర్యవేక్షిస్తూ తల్లి బిడ్డలను కాపాడుతున్న ఆశాల కుటుంబంలను రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రభుత్వము అమలుపరిచే అన్ని పథకాలను ప్రజలకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు , అలాంటి ఆశ కార్యకర్తలకు 2006 సంవత్సరం నుంచి పనిచేస్తున్నప్పటికీ వారికి పనికి తగ్గ పారితోష ఇవ్వడంలో ఈరోజు ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి గ్రామాల్లో పట్టణాల్లో గర్భవతులకు నిత్యం పర్యవేక్షించి వాళ్ళని ఆరోగ్యవంతంగా చూసుకుంటున్నారు . అలాంటి ఆశా కార్యకర్తలకి కనీస వేతనాలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేస్తున్న స్పందన లేదు .ఈరోజు నిత్యవసర ధరలు రోజురోజుకు పెరుగుతున్న వారికి జీతాలు మాత్రం పెంచడం లేదు. రోజురోజుకు పని భారం పెరుగుతున్నది కావున ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళా కార్మికులకు అధికారానికి వచ్చిన వెంటనే వేతనాల పెంచి వారి కుటుంబాలు ఆదుకుంటామని హామీ ఇచ్చే రెండు సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వం స్పందించలేదు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచి పని బారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెందమార్రై , నియోజకవర్గ నాయకులు విజయలక్ష్మి ఇందిరా పుష్ప జయప్రద లక్ష్మీ రేణుక జయమ్మ మంగమ్మ పాల్గొన్న ఆశలు.

## నూతన ప్రార్ధన మందిరం ప్రతిష్ట కార్యక్రమంలో - సామినేని ఉదయభాను




ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 19 (బేతురంగ , నేటి శుభోదయ) : జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామం,పోచంపల్లి రోడ్డులోని జీజూ మినిస్ట్రీస్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రార్థన మందిరం ప్రారంభ ప్రతిష్ట ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన - శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 19 (బేతురంగ , నేటి శుభోదయ) : జగ్గయ్యపేట పట్టణం విలియంపేట 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మారేపల్లి శౌరి భార్య బాయమ్మ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకుని కోలుకున్నారు. వైద్య చికిత్సకు సంబంధించిన భారీ ఖర్చుల నేపథ్యంలో వారి కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగానే, వెంటనే ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా సిఫార్సు చేశారు.దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ?4,32,592 (నాలుగు లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల తొంభై రెండు రూపాయలు) విలువైన చెక్కును ఈరోజు ఎమ్మెల్యే తాతయ్య , శ్రీరాం చిన్నబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా తో కలిసి వారి నివాసంలో మారేపల్లి శౌరి కి అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ అవసరంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆర్థిక, వైద్య సమస్యలు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు

## బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్న రామసేన అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు'..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) : తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామంలోని శివాలయం సమీపంలో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త ప్రభుత్వ నైతిక విలువల సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలుత కంబాల శ్రీనివాసరావు, చాగంటి కోటేశ్వరరావుకి స్వాగతం పలికారు. అనంతరం జంబూ పట్నంలోని శివాలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు, గ్రామ పెద్దలు, సేవకులు కంబాల శ్రీనివాసరావుకి స్వాగతం పలికారు. అలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను ఆలకించారు. ఈ కార్యక్రమంలో రామసేన క్షమిటి సభ్యులు పెద్దడ అప్పన్నదొర, నగా రమేష్, అంజలి, రాయపాటి సత్తిబాబు, పలకంశెట్టి శ్రీను, చింతల కన్నారావు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## 'సర్వత్రా వ్యాపించి ఉన్న సర్వేశ్వరుడే సర్వ జగద్రక్ష....!

# భక్తుల హృదయమే కైలాశం..!!'

### - జంబువట్నంలో ఆద్యంతం అలరించిన డాక్టర్ 'చాగంటి కోటేశ్వరరావు' ప్రవచనం






కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) :'సర్వత్రా వ్యాపించి ఉన్న సర్వేశ్వరుడే సర్వ జగద్రక్ష... భక్తుల హృదయమే కైలాశమని, పరమేశ్వరుడు భక్తసులభుడని నిజమైన భక్తికి ఆయన దాసుడై పోతాడని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు నైతిక విలువల ప్రభుత్వ సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామంలో బుధవారం సాయంత్రం ఆయన ప్రవచనం ఆశేషంగా హాజరైన భక్తజనాన్ని ఆద్యంతం అలరించింది..

ముందుగా గ్రామంలోని శ్రీఉమా నమేత విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదిక వద్దకు చేరుకుని సుమారు రెండు గంటలకు పైగా వేలాదిమంది భక్త జనానికి తన ఆధ్యాత్మిక ప్రవచనాలు అందజేసారు. అయన ప్రవచన కార్యక్రమం భక్తి జనాన్ని అకట్టుకుంది. తన స్నేహితుడు ముత్యాల సత్యనారాయణ ఆత్మీయ ఆహ్వానం మేరకు జంబూపట్నం గ్రామంలో ప్రవచనం అందించేందుకు తాను ఇక్కడికి వచ్చానని చాగంటి కోటేశ్వరరావు తెలియజేశారు. గ్రామాన్ని తమిళనాడులోని జంబుకేశ్వర క్షేత్రం జలలింగం అఖిలాండేశ్వరి అమ్మవారి ప్రసిద్ధి చెందిన గొప్ప క్షేత్రంతో ఆయన పోల్చారు. కోరుకొండ ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అలయం ఇక్కడకు సమీపంలో దర్శనం చేసుకునే అవకాశం ఉండటం ఎంతో గొప్ప విశేషం అన్నారు. నమస్త ప్రాణులు ప్రశాంతంగా ఉండాలంటే భక్తితోనే సాధ్యమవుతుందన్నారు. శివారాధన లేని ఊరు, వ్యక్తి ఉండరని, ఉండకూడా దన్నారు. శివారాధనతో క్షేమంగా ఉండటం వృద్ధిలోకి రావడం జరుగుతుందన్నారు. భక్తికి శివుడు లొంగిపోతాడని ఉదాహరణలతో వివరిం చారు. రెండు గంటలకు పైగా శివతత్వంపై జరిగిన 'చాగంటి' ప్రవచనాలకు వేలాది మంది భక్తులు హాజరవడంతో పాటు క్రమ శిక్షణతో ఉండడం పట్ల ఆయన వారందరికీ చాగంటి కోటేశ్వరరావు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జంబువట్నం గ్రామస్తులు అడపా నురేష్, నాగ శేషగిరి, వుల్లి గణ, తోరాటి సత్యప్రసాద్ తదితర శివ భక్త బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం దిగ్విజంగా జరిగింది. డాక్టర్ చాగంటి కోటేశ్వరరావును కార్యక్రమ నిర్వాహకులు, పండితులు అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, కోరుకొండ ఎంపీపీ వుల్లి కుమారి, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే కేశవరావు, మాజీ ఎంపీపీ బదిరెడ్డి రాజా, నాగ రమేష్ వీరాంజలి దంపతులు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.

## షేక్ ముస్తఫాను పరామర్శించిన పీతల సుజాత కరాటం రాంబాబు కొండ్రెడ్డి కిషోర్

జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 19 (నేటి శుభోదయ ప్రతినిధి కోసనం ప్రేమకిరణ్) :ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ వాక్ఫ్ బోర్డు చైర్మన్ పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు అయిన షేక్ ముస్తఫా తల్లి షేక్ సుఫియా బేగం ఇటీవల మృతి చెందారు షేక్ ముస్తఫా ని మాజీ మంత్రివర్యులు మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్ పర్సన్ పీతల సుజాత డిసిసిబి మాజీ అధ్యక్షులు కరాటం రాంబాబు కొండ్రెడ్డి కిషోర్ మాణికల నాగేశ్వరరావు వందనపు హరికృష్ణ చింతల నాని కోనేటి చంటి బందేల ఆశీర్వాదం తోటికుంట దుర్గారావు పొదిలి ఫణి శర్మ పాతూరి అంబేద్కర్ షేక్ అల్లావుద్దీన్ తదితరులు పరామర్శించి సానుభూతి తెలియజేశారు


# సేంద్రియ మేళాకు పెద్దఎత్తున తరలిరండి

### - రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికెట్ అందారిటీ చైర్మన్ శావల దేవదత్




విజయవాడ, ఫిబ్రవరి 19 (అజయ్ నారగాని – నేటి శుభోదయ) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారీస్థాయి సేంద్రియ మేళాకు రైతులు, ప్రకృతి వ్యవసాయ ఔత్సాహికులు పెద్దఎత్తున తరలిరావాలని.. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ పిలుపునిచ్చారు. ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో సేంద్రియ మేళా నిర్వహించనున్న నేపథ్యంలో ఇందుకు చేస్తున్న ఏర్పాట్లను గురువారం రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సేంద్రియ సాగుకు అత్యంత ప్రాధాన్యమి స్తున్నారని.. ఈ నేపథ్యంలో ప్రకృతిసాగులో రాష్ట్రాన్ని నెం.1గా నిలిపేందుకు, ఆరోగ్యఆంధ్ర నిర్మాణంలో ప్రతిఒక్కరం భాగస్వాముల మవుదామన్నారు. చిన్నసన్నకారు రైతులకు ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించి, సుస్థిర ఆదాయం వచ్చేలాచేయిపట్టి నడిపించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో సేంద్రియ మేళా సరికొత్త మైలురాయని పేర్కొన్నారు. తిరువూరు, మైలవరం నియోజకవర్గ ప్రజలు ఈ మేళాకు రావాలని సూచించారు. సేంద్రియ సాగుకు ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, అధిక దిగుబడులు సాధించేందుకు మెళకువలు.. ఇలా వివిధ అంశాలపై ఈ మేళాలో అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. అదేవిధంగా రైతులు తాము పండించిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర లభించేందుకు ఉన్న వేదికలు, మార్కెటింగ్ లింకేజీలపై అవగాహన కల్పించేందుకు అందరికీ ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు ఈ నెల 22న ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో కూడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో సేంద్రియ సాగును వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు కలెక్టర్ లక్ష్మీశగారు మంచి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ అన్నారు. కార్యక్రమంలో డీపీఎం వై.శంకర్ నాయక్, స్థానిక అధికారులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జెసిఎస్ నూతన ప్రార్థన మందిరం నిర్మాణముకు పదివేల రూపాయలు వితరణ - మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్



జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామం,పోచంపల్లి రోడ్డులోని జీజూ మినిస్ట్రీస్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రార్థన మందిరం ప్రారంభశీ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ పట్టణ వైఎస్ఆర్సిపి మాజీ అధ్యక్షులు వట్టెం మనోహర్, చర్చి యొక్క నిర్మాణానికి సంబంధించి మిగిలిన పనులకు తనవంతుగా 10000 రూపాయలను వారికి వితరణగా కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మందిరం యొక్క దైవ సేవకులు వట్టెం మనోహర్ ను అభినందిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆ ఏసుప్రభు ఆశీస్సులు తప్పక మీపై ఉంటాయని ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ పెద్దలు, ప్రార్థన మందిరం కమిటీ సభ్యులు, రుద్రవరం ఎంపీటీసీ సభ్యులు రాము, గౌరవరం నాయకులు పోకూరి సుధీర్ ,జగ్గయ్యపేట వైఎస్ఆర్సిపి నాయకులు గోగుల వెంకయ్య , గంగోలు వినోద్ కుమార్ దేరంగుల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

## కౌలురైతుల రక్షణ, సంక్షేమానికి తక్షణమే నూతన కౌలుచట్టం తీసుకురావాలి

### -గుజ్జుల ఈశ్వరయ్య




విజయవాడ, ఫిబ్రవరి 19 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) ఎన్నికల హామీ మేరకు నూతన కౌలు చట్టం తీసుకొచ్చి కౌలురైతులకు రక్షణ,వారి సంక్షేమానికి చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విజయవాడలోని సంఘం కార్యాలయం దాసరి భవన్ లో ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర నాయకులు దొంతా కృష్ణ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ మారిన పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో కీలకమైన భూమికను పోషిస్తున్న కౌలురైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఎన్నికల ముందు కౌలురైతుల సంక్షేమానికి చేసిన వాగ్దానాలు గద్దెనెక్కిన తర్వాత విస్మరించడం దుర్మార్గమన్నారు. వ్యవసాయ సంక్షోభం కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగ కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో చెల్లించటానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి లేదన్నారు. పోరాడితేనే కౌలురైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని, కౌలురైతులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ మద్దతు ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న కౌలరైతుల రక్షణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఉదారంగా కౌలురైతులకు పంట రుణాలు జారీ చేయాలని, కౌలు రైతులకు తీసుకున్న రుణాలకు వడ్డీ రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. కౌలురైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తీర్మానాలు చేసిందని ఆ తీర్మానాలను ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య తెలిపారు. ఎన్నికల సందర్భంగా భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి ఈ రెండేళ్లలో ఒక పైసా కూడా ఇవ్వకుండా మోసం చేసిందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసిందన్నారు. భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలురైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, భూ యజమాని బ్యాంకు బకాయిలతో సంబంధం లేకుండానే పంట రుణాలు అందించాలని విజ్ఞప్తి చేసిందన్నారు. ఉచిత పంటల బీమా పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా పరిహారం కౌలురైతులకే చెల్లించాలని, పెరుగుతున్నకౌలు రేట్లు నియంత్రించడానికి చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసిందన్నారు. కౌలురైతుల డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంతో కలిపి ఫిబ్రవరి 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళన నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు. ఏప్రిల్ మొదటి వారం నుండి కౌలు రైతులకు సులభతరంగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరుతూ మార్చి 18వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీసుల వద్ద ఆందోళన నిర్వహించాలని నిర్ణయించిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నూతన చట్టం తీసుకురాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కౌలురైతులను సమీకరించి చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించిందని పి.జమలయ్య చెప్పారు.

## ప్రైవేట్ పాఠశాల కు చెందిన బస్సు డీ కొన్ని వ్యక్తి మృతి



జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 19 (నేటి శుభోదయ ప్రతినిధి కోసనం ప్రేమకిరణ్) ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణ శివారు లో రహదారి దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టిన ప్రైవేట్ పాఠశాల కు చెందిన బస్సు ఈ ఘటనలో అక్కడిక్కడే వ్యక్తి మృతి చెందిన వ్యక్తి ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల వివరాలు సేకరిస్తున్న పోలీసులు

# నిబంధనల మేరకే జర్నలిస్టులకు అక్రిడేషన్లు

**- జీవోఎంఎస్ నెం.84 ప్రకారం జిల్లాలో తొలి విడత 742 కార్డుల జారీ**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





విజయవాడ, ఫిబ్రవరి 19 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) ప్రభుత్వ నిబంధనలను అనుసరించి జిల్లాలో అర్హత ప్రమాణాలున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని, తొలి విడత 742 కార్డులను జారీచేసి, పంపిణీ చేస్తున్నట్లు ఎన్. టి. ఆర్.జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని ఏపీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ గురువారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు మంజూరైన అక్రెడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితి పూర్తయినందున నూతన అక్రెడిటేషన్ కార్డుల మంజూరుకు జీవోఎంఎస్ నెం.84లోని నిబంధనలు, మార్గదర్శకాల మేరకు జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అక్రెడిటేషన్ కార్డుల కోసం జర్నలిస్టులు చేసుకున్న దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తొలి విడతగా 742 అక్రెడిటేషన్ కార్డులు జారీకి డీఎంఏసీ ఆమోదం తెలిపిందన్నారు. అక్రెడిటేషన్ మంజూరైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులను పంపణీ చేస్తున్నామని 2027, డిసెంబర్ వరకు అమల్లో ఉంటాయన్నారు.

ప్రతి దరఖాస్తును నిష్పాక్షికంగా పారదర్శకంగా పరిశీలించి, అర్హత ఉన్న వారికి కార్డులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన దరఖాస్తులను కూడా పరిశీలించి త్వరలోనే తదుపరి విడతలో కార్డులు జారీచేస్తామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమైందన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వ యంత్రాంగానికి సూచనలు సలహాలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడంలో పారదర్శకమైన సేవలు అందించడంలో సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. అక్రెడిటేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఆడియో విజువల్ పర్యవేక్షకులు వి.వి.ప్రసాద్, డీమ్యాక్ సభ్యులు, ఉప కార్మిక కమిషనర్ జి.ధనలక్ష్మి, పి.నాగమల్లేశ్వరరావు, కలిమిశ్రీ, యామినేని వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ క్షేత్రంలో వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 'మాల ధారణ' కార్యక్రమం..

**- స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కోరుకొండ పరిసరాల గ్రామాల నుంచి 'నరసన్న దీక్ష' తీసుకున్న భక్తులు..**

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); వందలాది సంవత్సరాల ప్రసిద్ధిగాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మాల ధారణ (నరసన్న దీక్ష) కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. కోరుకొండ, రాజమండ్రి పరిసర ప్రాంతాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దీక్షను వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి 'నరసింహ స్వామి దీక్ష' ను స్వీకరించారు. ఈనెల 27వ తేదీన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవం (బ్రహ్మోత్సవం) అంగరంగ వైభవంగా జరగనున్నది. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని గత 18 ఏళ్ల నుంచి నరసన్న దీక్షను స్వామి భక్తులు ఆచరిస్తున్నారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా అధిక సంఖ్యలో భక్తులు నరసింహ స్వామి వారి మాల ధారణ లో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి వారి దీక్ష మాదిరిగానే ఉదయం సాయంత్రం స్నానాధికాలు పూర్తి చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పీఠం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం స్వామివారి కొండ చుట్టూ గిరి ప్రదక్షణ భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. తదుపరి ఆలయంలోని స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. మలధారణ చేసిన నరసింహ స్వామి స్వాములకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వడి, భిక్ష, అల్పాహారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రత్యేక




ట్రస్ట్ భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ దీక్షాకాలం 11 రోజులపాటు కొనసాగి స్వామివారి ఉత్సవాలు మొదటి రోజున రథోత్సవం, కల్యాణోత్సవంలో భక్తిశ్రద్ధలలో పాల్గొని మరుసటి రోజు ఉత్సవాల రెండో రోజున స్వామి దీక్షను మాలను (11వ రోజున) ఉపసంహరిస్తారు. ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, శ్రీరంగం దేవస్థానం ట్రస్టీ ఎస్వీ నరసింహ భట్టర్, కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వంశపారంపర్య ధర్మకర్త ఎస్వీ రంగరాజు భట్టర్ వారి ఆశీస్సులతో భక్తులు, దాతలు, గ్రామస్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నారు.

# అవినీతి నిరూపించకపోతే మీ కాళ్లు పట్టుకుని క్షమాపణ అడుగుతా

**- నిరూపిస్తే మీరు దోచిన డబ్బు ప్రభుత్వానికి కడతారా...నెహ్రూ నవీన్ నేను సిద్ధం మీరు సిద్ధమా**

**- పాటంశెట్టి సూర్యచంద్రఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి**




కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 19 నేటి శుభోదయ :ఆంధ్రప్రదేశ్.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.జగ్గంపేటలో ఎన్నికల ప్రచారసభలో జగ్గంపేట నియోజకవర్గంలో విపరీతమైన మట్టి ఇసుక తోలకాలు జరిగాయని అవినీతి అనకొండలుగా మారి ప్రజాధనం దోచుకు తిన్నారని అవినీతిపై ప్రశ్నించాలని,భయపడకుండా ధైర్యంగా అవినీతి చేసే వారిపై పోరాడి వారు చేసిన అవినీతిని అందరికీ తెలిసే విధంగా ప్రజలందరూ తమ గళం వినిపించాలని తెలిపిన వీడియోని చూపిస్తూ నాటి ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి తేడా ఎక్కడ అని జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ను.సూర్యచంద్ర ప్రశ్నించారు. ఈ రెండు సంవత్సరాల్లోనూ జగ్గంపేట నియోజకవర్గంలో మట్టి, ఇసుక అక్రమ రవాణాలో 200 కోట్లు పైనే అవినీతి జరిగిందని నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని నిరూపించ లేకపోతే జగ్గంపేట నడిబొడ్డున మీరు ఏర్పాటు చేసిన సమావేశంలో నేను మీ కాళ్లు పట్టుకొని క్షమాపణ చెప్పి రాజకీయాల నుండి తప్పుకుంటానని, మీరు చేసిన అవినీతి నిరూపించినట్లయితే మీరు దోచుకున్న ప్రజాధనాన్ని ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలని పాటంశెట్టి సూర్యచంద్ర షరతులు తెలియజేయడం జరిగింది.రెవెన్యూ మైనింగ్ డిపార్ట్మెంట్ లతో మామిడాడ, కృష్ణవరం, గండేపల్లి, మురారి, నాయకంపల్లి, ఎన్ టి రాజాపురం, రంపయర్రంపాలెం, వీరలంకపల్లి ,బావాజీపేట, సూదికొండ, వేలంక ఇంకా అనేక గ్రామాలలో మరియు మట్టి ఇసుక ఓవర్ లోడ్ లారీలు ప్రభుత్వ టోల్గేట్ లోకి వెళ్లకుండా బూరుగుపూడి కృష్ణవరం మధ్యలో పోలవరం, పుష్కర కాలువలనుండి రాత్రి పగలు తోలుతున్న మీ పర్సనల్ టోల్గేట్ ఆదాయం, ఏలేరులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న గ్రామాలలో ఇసుక తీసిన అన్ని ప్రాంతాలను స్వయంగా చూపించి అవినీతి నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నామని టైము డేటు ప్లేస్ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ , జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ జ్యోతుల నవీన్ నిర్ణయించుకుని తెలియచేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర మీడియా ద్వారా కోరారు.

# పర్యాటక రంగాన్ని నంబర్ వన్ స్థానానికి తీసుకువెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్**





విజయవాడ, ఫిబ్రవరి 19 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అన్ని రంగాల్లో కన్న పర్యాటక రంగాన్ని నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీటీడీసీ) 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ సందర్భంగా స్థానిక బెరం పార్క్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గడిచిన 18 నెలల్లో పర్యాటక రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. సుమారు 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు,1.22 లక్షల ఉద్యోగాల కల్పనతో రాష్ట్ర పర్యాటక రంగం ముందంజలో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ, మార్గనిర్దేశం వల్ల పర్యాటక శాఖ ఒక టీమ్‌లా పనిచేస్తూ హోటళ్లు, రిసార్టులు మరియు అడ్వెంచర్ టూరిజాన్ని అభివృద్ధి చేస్తోందన్నారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో పెట్టుబడులను ఆకర్షించి, మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక గొప్పతనాన్ని చాటిచెప్పడానికి దేశ రాజధాని ఢిల్లీతో పాటు బ్రెజిల్, లండన్ వంటి అంతర్జాతీయ నగరాల్లో రోడ్ షోలు నిర్వహిస్తూ 'బ్రాండ్ ఇమేజ్' పెంచే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా, రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుపుతూ, ఈ సంస్థ మరిన్ని వసంతాల పాటు విజయవంతంగా కొనసాగాలని మంత్రి ఆకాంక్షించారు. ఏపీ టీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న గోల్డెన్ జూబ్లీ వేడుకల పట్ల కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా టూరిజం పాలసీని రూపొందించడం జరిగిందన్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించడానికి ల్యాండ్ రిజిస్ట్రేషన్, జిఎస్‌టి మినహాయింపులు, పవర్ బెనిఫిట్స్ వంటి అనేక రాయితీలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సిఐఐ సమ్మిట్‌లో సుమారు 19వేల కోట్ల రూపాయల ఎంఓయులు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ ఒప్పందాలను క్షేత్రస్థాయిలో వేగంగా అమలు చేయడానికి మూడు రీజియన్లకు ముగ్గురు ఐఏఎస్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. గత 50 ఏళ్ల అభివృద్ధిని ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వ పాలనలో పర్యాటక రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, అయితే గత ఒకటిన్నర ఏళ్లలో కూటమి ప్రభుత్వం వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా హోటళ్లు, కాటేజీలు, రెస్టారెంట్లు నిర్మిస్తూ సుమారు 50 వేల గదులు అందుబాటులోకి తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇటీవల జరిగిన పాకాల బీచ్ ఫెస్టివల్‌కు సుమారు రెండు లక్షల మంది స్వచ్ఛందంగా రావడం పర్యాటక శాఖ సాధించిన ఒక పెద్ద విజయంగా అభివర్ణించారు. కార్పొరేషన్ ఉద్యోగుల జీతభత్యాల పెంపు, అప్‌గ్రేడేషన్ వంటి చర్యల ద్వారా వారిలో కొత్త ఉత్సాహం నింపినట్లు చైర్మన్ తెలిపారు. 50 ఏళ్ల వేడుకల సందర్భంగా జరిగిన బైక్ ర్యాలీలో ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారని చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, విసి అండ్ ఎండి ఆమ్రపాలి కాటా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఏ ఏ ఎల్ పద్మావతి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఎం శేషగిరి, ఏపీటీడీసీ కార్పొరేషన్ సభ్యులు,పర్యాటకశాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.

# గుడివాడలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు

**- ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం -ట్రాఫిక్ ఎస్. ఐ. నాగరాజు**



గుడివాడ, ఫిబ్రవరి 19 (అజయ్ నారగాని – నేటి శుభోదయం) రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే దృక్పధంతో రోడ్డు మార్జిన్లో ఉన్న బళ్ళను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని గుడివాడ ట్రాఫిక్ ఎస్. ఐ. పి. నాగరాజు తెలిపారు. గురువారం మార్కెట్ సెంటర్ నుంచి బస్టాండ్ కు వెళ్లే రహదారిలోని రైతు బజార్ వద్ద రోడ్డు పక్కన తోపుడు పండ్ల బళ్ళను తొలగించే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడారు.వ్యాపారస్తులు ఆక్రమించి ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించడమే కాకుండా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలగడంతో ట్రాఫిక్ ఎస్‌ఐ నాగరాజు, ఎ. ఎస్. ఐ. సౌభాగ్యవతి వారి సిబ్బంది కలిసి రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నటువంటి తోపుడుబండ్ల వ్యాపారస్తులను రోడ్డు మార్జిన్ దాటించి పక్కగా పెట్టుకోమని చెప్పి పండ్లు బండ్లన్నీ రోడ్డు ప్రక్కన పెట్టించి ప్రజలకు రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలిగించకుండా జే. సి. బి తో లోపలకు జరిపించారు. వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నియమాలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ఎస్. పి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు డి. ఎస్. పి.ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ట్రాఫిక్ ఎస్. ఐ. వి. నాగరాజు తెలిపారు.

# పిల్లల కడుపు కొడుతున్న కస్తూర్బా గాంధీ హాస్టల్ యాజమాన్యం

## హాస్టల్లో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న తహసిల్దార్ సుశీల దేవి



(నేటి శుభోదయ న్యూస్) ప్రతినిధి: మైలవరం ఫిబ్రవరి 19ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం రంగాపురం గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో పిల్లలకు వండి పట్టాల్సిన బియ్యం అక్రమంగా పక్కదారి పడుతున్నాయని రాబడిన సమాచారంతో బుధవారం రాత్రితహసిల్దార్ జె. సుశీల దేవి, పిడిఎస్ డిటి శివ నాగరాజు, ఎంఈఓ పి. రమేష్ . అకస్మాతిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో 680 కేజీల పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వవించారని గుర్తించారు. అభియాన్ని సీజ్ చేసి 17వ నెంబర్ రేషన్ షాపుకు పంపినట్లు తహసిల్దార్ తెలిపారు. గతంలో ఇదే హాస్టల్లో పిల్లల్ని చిత్రహింసలు పెట్టి మోకాళ్ళ పుండులు పడేలా ఎండలో మోకాళ్ళ చేయించారు. మరియు పండగ సెలవులు ముగించుకొని పిల్లలు హాస్టల్ కి లేటుగా వెళ్తే 500 నుంచి 1000 రూపాయల వరకు డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు కూడా వినిపించాయి. ఇప్పుడు చూస్తే పిల్లలకు కడుపునిండా పెట్టాల్సిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి వాటిని అమ్ముకొని డబ్బు సంపాదిస్తున్నారని తెలుస్తుంది. పిల్లల కడుపు కొట్టి సంపాదిస్తే ఆ డబ్బులు ఏరకంగా వంట పడతాయి అనేది వాళ్ళకే తెలియాలి ఇంతటి అక్రమాలకు పాల్పడుతున్న హాస్టల్ యజమానిపై ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని. పిల్లలు, తల్లిదండ్రులే కాక గ్రామస్తులు కూడా కోరుతున్నారు.

# నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేసిన పంచాయతీ అభివృద్ధి అధికారులకు సత్కారం



బాపట్ల నేటి శుభోదయం, ఫిబ్రవరి 19 : బాపట్ల మండలంలో 28 గ్రామపంచాయతీలకు గాను 2025 -26 ఆర్థిక సంవత్సరానికి నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేసిన ఈతేరు పంచాయతీ అభివృద్ధి అధికారి షణ్ముఖేశ్వరరావు, చుండూరు పల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి నాగమల్లేశ్వరావు,జిల్లెళ్ళమూడి పంచాయతీ అభివృద్ధి అధికారి గాయత్రి లను గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. డిమాండ్ పరంగా ఈతేరు 1,51,000, జిల్లెళ్ళమూడి 3,79,000 చుండూరు పల్లి 1,32,000 నూరు శాతం వసూలు చేయడం అభినందనీయమని, మిగిలిన పంచాయతీ అభివృద్ధి అధికారులు కూడా ప్రణాళికా బద్ధంగా పనిచేసి నూరు శాతం వసూళ్లకు కృషి చేయాలని యంపిడివో బి.బాబురావు సూచించడం జరిగింది. డిప్యూటీ ఎంపీడీవో జి.రామకృష్ణ, మండల స్వర్ణ గ్రామం అధికారి పల్నాటి శ్రీరాములు పంచాయతీ అభివృద్ధి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని శాలువతో ఘనంగా సత్కరించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) :తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజక వర్గం కోరుకొండ మండలం జంబుపట్నం గ్రామంలో ప్రవచనం కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు లు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుని రాజా నగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటి కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావును శాలువాతో సత్కరించారు. ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు డా. అడపా శ్రీనివాస్, దొరబాబు, ఎన్డీయే కూటమి నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయపురి సౌత్ నాగార్జునసాగర్ గురుకుల జూనియర్ కళాశాల(ఏపీ ఆర్ జేసీ)

## - విద్యార్థులకు రక్షణ, భద్రత కల్పించాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి






నేటి శుభోదయ 19 ఫిబ్రవరి పల్నాడు జిల్లా మాచర్ల : ఆంధ్రప్రదేశ్,పల్నాడు జిల్లా,మాచర్ల మండలం,విజయపురి సౌత్,నాగార్జునసాగర్ (ఏపీఆర్జేసీ)గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులకు రక్షణ, భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్,హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు గురువారం నరసరావుపేట లోని పల్నాడు జిల్లా జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ వి.సంజన సిన్హా ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఫిబ్రవరి 2026 న సుమారు రాత్రి 10 గంటల సమయంలో నాగార్జునసాగర్ గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థుల మధ్య తలెత్తిన వివాదం రాళ్లతో దాడులు చేసుకోవడం జరిగిందని, ఈ రాళ్లదాడులలో జూనియర్ ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ చదువుతున్న ఎస్టి సుగాలి కులానికి చెందిన విద్యార్థి వెంకటేశ్వర్లు నాయక్ ఎడమ కంటికి బలమైన గాయమైనదని, అతనికి గుంటూరు శంకర్ కంటి వైద్యశాలలో ఆపరేషన్ జరిగిందని ఇంకా ఆ విద్యార్థికి మూడు ఆపరేషన్లు చేయాలని డాక్టర్లు,చెప్పారని, అలాగే మరి కొంతమంది విద్యార్థులకు గాయాలయ్యాయని, ఈ సంఘటన అంతా పత్రిక లలో రావడం జరిగిందని ఈ విషయమై ది 17-02-2026 న నాగార్జునసాగర్ గురుకుల జూనియర్ కళాశాలకు వెళ్లి సందర్శించి అక్కడున్నటువంటి కాలేజీ ప్రిన్సిపల్ నూతక్కి సరోజినీని, విద్యార్థులను సంఘటన గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని, వారు చెప్పిన విషయాలను బట్టి మరల ఆ కళాశాలలో విద్యార్థుల మధ్య ఏ సమయంలోనైనా దాడులు చేసుకునే అవకాశం ఉందని, విద్యార్థులు మానసికంగా ఇబ్బందులు పడుతూ, భయభ్రాంతులకు గురవుతున్నారని, వారికి రక్షణ భద్రత తక్షణం అవసరమని, వారికి రక్షణ భద్రత కల్పించాలని, గతంలో ఎప్పుడూ కూడా ఈ కాలేజీలో ఈలాంటి సంఘటనలు జరగలేదని ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకుల సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఎలాంటి సంఘటనలు ఈ కాలేజీలో చోటుచేసుకున్నాయని వారిపై తగు చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆమెకు వారు అందజేశారు. ఈ సమస్యపై ఆమె సానుకూలంగా స్పందించి సమస్య తలెత్తకుండా విద్యార్థులకు రక్షణ భద్రత కల్పిస్తామని ఆమె తెలియజేశారు. ఈ విషయాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు వినతి పత్రాన్ని అందజేసిన వారిలో పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ వి కోట నాయక్, సిహెచ్ లాజర్ బాబు తదితరులు ఉన్నారు

# హిందు స్వరాజ్యాన్ని స్థాపించిన మరాఠా యోధుడు...

## శ్రీ చత్ర పతి శివాజీ మహారాజ్ 369వ జయంతి వేడుకలు

( నేటి శుభోదయ న్యూస్) ప్రతినిధి: తిరువూరు ఫిబ్రవరి 19 ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మరాఠా అసోసియేషన్ అధ్వర్యంలో స్థానిక ఆర్య వైశ్య సంఘంఆవరణలోఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా ఆమహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి , హారతి ఇచ్చి మరాఠా సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేసి జయంతి నివాళులు అర్పించిన మరాఠా యువత,మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న హిందు ధార్మిక సంఘం ప్రతినిదులు దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,నాళ్ళ సురేష్ లు మాట్లాడుతూ స్వతంత్ర హిందు సామ్రాజ్యం కోసం వీరోచిత పోరాటం చేసి సాధించిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు.ఆ దేశ భక్తుడిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ధర్మం కోసం పని చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో మరాఠా అసోసియేషన్ నిర్వాహకులు దాదా సాహెబ్ పవార్, రాజ్ కుమార్ పవార్, సంతోష్ తోరత్ , సంతోష్ షిండే, సంతోష్ గాడ్గే, మరాఠా మహిళ మణులు మరియు తదితరులు పాల్గొన్నారు.








# ఈనెల 21న స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి

నేటి శుభోదయ 19పల్నాడు జిల్లా కారంపూడి : ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 21వ తేదీన పల్నాడు జిల్లాలోని వినుకొండ లో జరుగు (స -స)స్వచ్ఛరథం విజయవంతం చేయాలని ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి గురువారం మీడియాకు తెలిపారు. ప్రతి గ్రామంలో కూడా చెత్తాచెదారాన్ని వేయకూడదని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు సర్పంచులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి గ్రామం కూడా స్వచ్ఛత ఉండాలని తమ ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వినుకొండకు వస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి గ్రామం పచ్చదనంతో నిండి ఉండాలని ఆయన కోరారు..



# ఇతర శాఖల పని నుండి మమ్ములను మినహాయించాలని వినతిపత్రం

గోకవరం-నేటిశుభోదయ : ఇతర శాఖల పని నుంచి మినహాయించాలని రాష్ట్ర సంఘం అధ్యక్షులు పిలుపుమేరకు 16వ తేదీ నుంచి 19 వరకు మధ్యాహ్నం 1:00 నుంచి 2:00 వరకు నిరసన కార్యక్రమం నిర్వహించి స్థానిక తహశీల్దార్ పి.రామకృష్ణ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మా గ్రామ రెవెన్యూ అధికారులు అందరికీ ఇతర శాఖలో పని లో నిమగ్నం అయి ఉండడం వలన మాతృ రెవిన్యూ శాఖకు న్యాయం చేయలేకపోతున్నాం. కావున ఇతర శాఖల పని నుండి మినహాయింపు కలిగించాలని గోకవరం మండల గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమం లో భాగంగా ఈ గురువారం తహశీల్దార్ వారికి వినతి పత్రం ఆందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నియమాలు పాటించండి ,ప్రమాదాలను నివారించండి


## "ఎస్సై రమేష్



చింతూరు డివిజన్ (నేటి శుభోదయం): రహదారి భద్రత నియమాలు పాటించి, ప్రమాదాలను నివారించాలని చింతూరు ఎస్సై రమేష్ ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ మేరకు చింతూరు పోలీస్ స్టేషన్ ఎదుట వాహన యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే పట్టుపడితే జైలు కి వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అలాగే లైసెన్సు లేకుండా వాహనాలు నడపటం చట్టరీత్య నేరమన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని కోరారు. 18 సంవత్సరాలు లోపు పిల్లలకు ద్విచక్ర వాహనాలు, ఫోర్ నాలుగు చక్రాల బళ్ళు ఇచ్చుట చట్టరీత్య నేరమని అలా ఇస్తే తల్లిదండ్రులే శిక్ష అర్హులవుతారు అన్నారు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదన్నారు. ఆటో, జీపు మరే ఇతర వాహనాల్లోనైనా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. ఘాట్ రోడ్ లో మలుపుల వద్ద నెమ్మదిగా వెళుతూ హారన్ మోగించి నడిపించాలని తెలిపారు. వాహనాలు అతివేగంగా నడిపి ప్రమాదాలకు గురికా వద్దని ఉద్బోధ చేశారు. సిగ్నల్ లైట్లను గమనించి డ్రైవ్ చేయాలన్నారు. ఈ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని లేనిచో కేసులు తప్పవని సున్నితంగా హెచ్చరించారు

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృషి తో ప్రజలకు అందుబాటులోకి శ్రీ సత్యసాయి మంచినీరు





గోకవరం-నేటిసుబోదయ :కార్మికులకు కనీసం జీతాలు ఇవ్వలేక, చెడిపోయిన మోటార్లను రిపేరు చేయించలేక గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా మరుగున పడేసిందని స్థానిక టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల తాగునీటి కష్టాలను గమనించిన జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రత్యేక చొరవ తీసుకున్నారని సత్యసాయి ప్రాజెక్టు బాధ్యతలను ఆయన స్వయంగా భుజాన వేసుకుని, ప్రక్క నియోజవర్గం పురుషోత్తపట్నం వెళ్ళి మరమ్మతు పనులను వేగవంతం చేశారన్నారు. ఉభయ గోదావరి జిల్లాల కలెక్టర్ ల తో మాట్లాడి ఆయన కృషితో పెండింగ్‌లో ఉన్న కార్మికుల జీతాలు సుమారు 80 లక్షల రూపాయలు చెల్లించడంతో ఆయన కృషి ఎనలేనిదన్నారు. రెండవ దఫా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ తో చర్చించి పాడైపోయిన మోటార్లు, పైప్‌లైన్లను రిపేర్ చేయించి తిరిగి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారన్నారు. నెలల తరబడి తాగునీటికి ఇబ్బందులు పడిన గ్రామస్తులు, మహిళలు. ఇప్పుడు మళ్లీ నీరు వస్తుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నీటి సరఫరా పునరుద్ధరణను పురస్కరించుకుని గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద తాగునీటి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పిల్లా చంటిబాబు, మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమన్న దొర,మాజీ జెడ్పీటీసీ పాలూరు బోస్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, మండిగ గంగాధర్, కార్యదర్శి పోసిన ప్రసాద్, గుబ్బలమ్మ గుడి ఆలయ కమిటీ చైర్మన్ ఆచంట రాజు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అల్లాడ అరుణ,మేడిశెట్టి వీరబాబు, పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల





గోకవరం-నేటిసుబోదయ : మహా శివరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, గోకవరం మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీ రమా సత్యనారాయణ స్వామి, శ్రీ ఉమా గోకర్ణేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీనాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆయనకు కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని,పూజలునిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు వడ్డించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి వంటలు చేసిన అమ్మాజీ అనే మహిళలకు 20 వేలు రూపాయలు అందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలో 15 వేల మందికి, పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వై.రామవరం మండలం పూతికుంట, గురబంధ, రేగడిపాలెం అలాగే రంపచోడవరం మండలం చిన్న గెద్దాడ, గంగవరం మండలం శర్బవరం, పైడి పుట్ట, అలాగే రాజొమ్మగి మండలం కిరాబు, లబ్బర్తి, నెల్లి మెట్ల గ్రామాలలోని శివాలయాల వద్ద 10 వేల మందికి, మొత్తం కలిపి 25 వేల మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలుపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# పసిపిల్లలపై, విద్యార్థినులపై అత్యాచారాలు, దాడులు జరగకుండా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలి

## రుషిక ప్రియకు పి డి యస్ యు విజృంభణ నివాళి




కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 19 నేటి శుభోదయ :ఆంధ్రప్రదేశ్ లోని అన్నమయ్య జిల్లాలో మదనపల్లి పట్టణంలో ఆరు సంవత్సరాల పసి బాలికపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన సంఘటన మానవత్వానికే మచ్చ అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(విజృశిభన) రాష్ట్ర కార్యదర్శి కే. సతీష్ అన్నారు. రుషిక ప్రియా అత్యాచారానికి నిరసనగా ఈరోజు కాకినాడ జిల్లా జగ్గంపేట గురుకుల పాఠశాలలో పిడిఎస్యు విజృంభణ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసిబాలికల భద్రతను కాపాడలేని పాలన ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుంది. రాష్ట్రంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు స్వేచ్ఛగా లభ్యమవుతుండటమే ఇటువంటి పాశవిక నేరాలకు దారితీస్తోంది. గంజాయి నియంత్రణలో ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనతో స్పష్టమైందని ఆయన విమర్శించారు. బాధిత కుటుంబానికి కనీసం 50 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి విక్రయాలపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా గంజాయి మాఫియాపై కఠిన చర్యలు తీసుకుని సరఫరా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయాలని డిమాండ్ చేశారు."పసిపాపల ప్రాణాలకు హాని కలిగే పరిస్థితి కొనసాగితే ప్రజలు సహించరన్నారు . గంజాయి నియంత్రణలో నిర్లక్ష్యం ప్రాణాంతక పరిణామాలకు దారి తీస్తోందని ఆయన తెలిపారు. ఇకనైనా విద్యార్థులపై, మహిళలపై, పసిబిడ్డలపై ఇటువంటి అఘాయిత్యాలు జరగకుండా ,ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇటువంటి ఘటనలకు సంబంధించి ఏ రకమైన జాగ్రత్తలు విద్యార్థులు తీసుకోవాలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు, రైతు కూలీ సంఘం నాయకులు రామలింగేశ్వరరావు, బత్తిన శీను, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో అంకమ్మవారికి రూ?10,116/- రూపాయలు విరాళం



ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 19 (బేతురంగా, నేటి శుభోదయ) :పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ అంకమ్మ అమ్మవారికి ఎన్టీఆర్ జిల్లా కానూరు , విజయవాడ వాస్తవ్యులు యం లక్ష్మి ప్రశాంత్ కుమార్ సుష్మ దంపతులు ఆలయంలోని శ్రీ అంకమ్మ అమ్మవారి వెండి తాపడము నకు రూ?10,116/- రూపాయలు విరాళముగా ఆలయ తనిఖీదారు పి యల్ నవీన్ కుమార్ కు అందజేశారు వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు

# జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా "ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి







కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 19 నేటి శుభోదయ :జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి. చెన్నారావు ఆధ్వర్యంలో చరిత్ర విభాగం యందు వీరమహానుభావుడు ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చత్రపతి శివాజీ మహారాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డా. డి. చెన్నారావు, మాట్లాడుతూ, శివాజీ మహారాజు దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం గురించి విద్యార్థులకు వివరిస్తూ, ఆయన జీవిత చరిత్ర యువతకు ఆదర్శమని పేర్కొన్నాడు. తదుపరి హిస్టరీ అధ్యాపకులు రాయుడు శ్రీను మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ఒక గొప్ప యోధుడు, రాజకీయ వేత్త మరియు హిందూ ధర్మాన్ని రక్షించిన మహా పురుషుడు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కూడా శివాజీ మహారాజు జీవితం, స్వరాజ్య స్థాపనలో ఆయన పాత్ర, సమాజానికి చేసిన సేవల గురించి ప్రసంగించారు. కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో సాగి విద్యార్థుల్లో చరిత్ర పట్ల ఆసక్తిని పెంపొందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. క్యూ.ఏ.సి కో-ఆర్డినేటర్ డా. పి.వి.వి. సత్యా నారాయణ, కెమిస్ట్రీ అధ్యాపకులు వి. మల్లికార్జున శర్మ , తెలుగు అధ్యాపకులు డా. డి.సత్యలత, గణిత ఆధ్యాపకులు సి. హెచ్.ఝాన్సీదేవి, ఫిజిక్స్ ఆధ్యాపకులు వి. గోపాలకృష్ణ, కామర్స్ ఆద్యాపకులు డా.జి. సురేష్, పి. పద్మ శేఖర్ మరియు కె.వెంకట రావు, జువాలజీ ఆధ్యాపకులు పి. శ్రీనివాస రావు, బోటని ఆధ్యాపకులు పి.నవీన, కంప్యూటర్ ఆధ్యాపకులు వి. దేవీ ప్రసన్న, ఇతర అద్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగ్గంపేట సి హెచ్ సి ఆకస్మిక తనిఖీ చేసిన డి.సి.హెచ్.ఎస్ మహేష్



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 19 నేటి శుభోదయ : డి.సి.హెచ్.ఎస్ డా. మహేష్ జగ్గంపేట సి హెచ్ సి ను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో రికార్డులను తనిఖీ చేశారు. రక్త పరీక్షలు నిర్వహించే పరికరాలను ఈ సందర్భంగా అయన పరిశీలించారు. సి హెచ్ సి లో ఎన్టీఅర్ వైద్య సేవ ద్వారా అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకొన్నారు.ప్రభుత్వం ద్వారా ఉచితంగా పంపిణీ చేసే మందులపై అరా తీశారు.వైద్యుల సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# మహిళా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర 24వ రోజు డ్రగ్స్ పై దండయాత్ర



( నేటి శుభోదయ న్యూస్ )ప్రతినిధి: తిరువూరు ఫిబ్రవరి 19 ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలంలో డ్రగ్స్ పై దండయాత్ర సైకిల్ ర్యాలీ చేపట్టిన మహిళ పోలీసులకు మేడూరుగ్రామంలోఘనస్వాగతం పలికిన టీడీపీ నేతలు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ బొల్లె పోగు కళ్యాణి మరియు గ్రామనాయకులువీరాస్వామి,తోట నాగేశ్వరరావు,రావూరి వెంకటేష్ మరియు కూటమి నాయకులు కలసి పాల్గొని మహిళ పోలీసులకు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికి వారితో పాటు నిర్వహించినమానవహారం డ్రగ్స్ పై దండయాత్ర సైకిల్ ర్యాలీలో ముందుకునడిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఏసీపీ వై. ప్రసాదరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. గిరిబాబు,ఎమ్మార్వో రాజేశ్వరి, ఎస్సై అనిల్, సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# సినిమా న్యూస్



## 100 కోట్ల పారితోషికం క్లబ్‌లోకి శివకార్తికేయన్?



కోలీవుడ్‌లో అగ్ర హీరోలు రజనీకాంత్, కమల్ హాసన్, అజిత్, విజయ్, సూర్య ఇంత మంది ఉండగా, వీళ్లందరినీ వెంబడిస్తున్న ఒకే ఒక్క హీరో శివకార్తికేయన్ అనే విషయాన్ని గమనించాల్సిన టైమ్ వచ్చింది. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా బస్ కండక్టర్ శివాజీరావ్ గైక్వాడ్ నెమ్మదిగా నటనలో అడుగులు వేసి రజనీకాంత్ గా మారి సూపర్‌స్టార్‌గా రూపాంతరం చెందిన తీరు గురించి ఎక్కువగా ముచ్చటిస్తాం కానీ, ఇప్పుడు మరో తమిళ హీరో శివకార్తికేయన్ ఎదిగిన తీరు గురించి ఆరా తీస్తే నోరెళ్లబెట్టకుండా ఉండలేరు!అతడి జర్నీ గురించి షాకిచ్చే విషయాలే తెలుస్తున్నాయి. శివ కార్తికేయన్ మరో రామ్ చరణ్ లా ఎదుగుతున్నాడు అంటే అతిశయోక్తి కాదేమో! ఎలాంటి సినీనేపథ్యం లేకుండా ఒక మిమిక్రీ ఆర్టిస్టుగా మొదలై, అతడు నటనలో ప్రవేశించి ఈరోజు సూపర్ స్టార్ గా ఎదిగాడు. లక్షలు కాస్తా కోటికి ఎగబాకింది అతడి పారితోషికం.. ఇప్పుడు ఏకంగా 30 కోట్ల నుంచి 60 కోట్ల పారితోషికం అందుకునే స్థాయికి ఎగబాకాడు. చూస్తుండగానే 100 కోట్ల పారితోషికం అందుకునే హీరోగా రూపాంతరం చెందుతున్నట్టే కనిపిస్తోంది సీన్. మొత్తానికి శివన్న జర్నీ చాలా మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. అతడు కెరీర్ ఆరంభ దశలో -3- అనే సినిమాలో ధనుష్ పక్కన చిన్న పాత్రలో కనిపించినప్పుడు ఎవరూ పెద్దగా గుర్తించలేదు. తెలుగువాళ్లకు అతడు ఎవరో కూడా తెలీదు. ఆ తర్వాత 2016లో వచ్చిన -రెమో- అనువాద సినిమాతో తెలుగు యువతకు.. ముఖ్యంగా అమ్మాయిలకు బాగా కనెక్ట్ అయ్యారు. -వరుణ్ డాక్టర్- నుండి శివకార్తికేయన్ ప్రతి సినిమా తెలుగులో మంచి ఓపెనింగ్స్ రాబడుతోంది. -అమరన్- సినిమాతో ఆయనకు తెలుగులో 30 కోట్ల పైచిలుకు షేర్ రావడం ఒక సంచలనం. ఇటీవల వచ్చిన -పరాశక్తి-తో మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ఇక పారితోషికంలో ఇప్పుడు 60 కోట్ల మార్క్ వద్ద ఉన్నాడు. నెమ్మదిగా అతడి రేంజ్ టెన్షన్ లేకుండా 100 కోట్ల పారితోషికం వైపు వెళ్తోంది. ఇది నిజంగా ఒక బ్యాక్ గ్రౌండ్ లేని హీరోకి నమ్మశక్యం కాని ఫిగర్. ఒకసారి గతంలోకి వెళితే.. హైదరాబాద్ తాజ్ కృష్ణలో అతడికి ఎదురైన చేదు అనుభవం గురించి మాట్లాడుకోవాలి. అతడు తన కెరీర్ తొలినాళ్లలోని సినిమాలను తెలుగులో రిలీజ్ చేయాలని తపించాడు. వాటి అనువాదాల ప్రమోషన్స్ కోసం హైదరాబాద్ తాజ్ కృష్ణ కి వచ్చినప్పుడు అతడిని తెలుగు మీడియా అంతగా పట్టించుకోలేదు. ర్యాండమ్ గా ఎవరో ఒక పొరుగు హీరో ప్రచారానికి వచ్చాడులే అనుకునేవారు. శివకార్తికేయన్ కి ఇంత సీన్ ఉంటుందని కనీసం మీడియా అయినా ఊహించలేదు. అప్పట్లో టాలీవుడ్‌లో ఆయనొక కొత్త ముఖం కావడమే నాటి ఘటనలకు కారణం. అప్పటికి లక్షల్లోనే పారితోషికం..ఐదారేళ్ల లో అతడి రేంజు 1 కోటికి చేరుకుంది..ఇప్పుడు 12 ఏళ్ల కెరీర్ లో ఏకంగా 60 కోట్లు అందుకుంటున్నాడు.. అమరన్, పరాశక్తి విజయాలతో సీన్ అంతా మారిపోయింది.. మునుముందు 100 కోట్ల క్లబ్ లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. అమరన్ 300కోట్ల క్లబ్ సినిమా. తదుపరి చిత్రం సియోన్ 500 కోట్ల క్లబ్ లో చేరితే, అతడి డిమాండ్ 100 కోట్లకు చేరుకున్నా ఆశ్చర్యపోనవసరం లేదు. పారితోషికం పెంచుకోవడం హీరోల ఇష్టం గనుక ఇదేమీ కష్టం కాదు. మరింత డీటెయిల్డ్ గా అతడి ఫ్లాష్ బ్యాక్ ని పరిశీలిస్తే, అతడు ఒక మిమిక్రీ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టి ఆ తర్వాత నటనా రంగానికి పరిచయమయ్యాడు. సినీ పరిశ్రమకు పూర్తిగా ఔట్‌సైడర్. అతడికి ఎలాంటి సినిమా బ్యాక్‌గ్రౌండ్ లేదు. నేడు సౌత్ ఇండియాలో మోస్ట్ వాంటెడ్ హీరోగా ఎదిగాడు. అతడి తండ్రి జైలు శాఖలో పని చేసేవారు. చదువుకునే రోజుల్లోనే ఆయన తండ్రి చనిపోయారు.

## మిస్ వరల్డ్ కాకముందు మానస వారణాసి ఏం చేసేవారో తెలుసా?



టాలీవుడ్ యంగ్ హీరోయిన్ మానస వారణాసి పక్కా హైదరాబాదీ అమ్మాయి అని కొందరికే తెలుసు. మిస్ ఇండియా కిరీటం గెలిచినా, ఇంట్లో వాళ్ల కోసం సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే కలల వైపు అడుగులు వేసింది. ఈ వీకెండ్ లో వచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో కెరీర్‌లో తొలి హిట్ అందుకున్న ఈ బ్యూటీ, తాను కేవలం గ్లామర్ డాల్ మాత్రమే కాదు.. పక్కా తెలంగాణ యాసలో తిట్టడం కూడా వచ్చని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు అభిమానులతో పంచుకున్నారు..వివరాలలోకి వెళితే.. మానస ప్రయాణం అచ్చం సినిమా స్టోరీలాగే ఉంటుంది. పుట్టింది హైదరాబాద్‌లోనే అయినా, తండ్రి ఉద్యోగం వల్ల మలేషియాలో చదువుకుంది. మళ్ళీ ఇక్కడికి వచ్చి ఇంజినీరింగ్ కాలేజీలో చదివే టైంలోనే మోడలింగ్‌పై మనసు పడింది. 2020లో మిస్ ఇండియా వరల్డ్ కిరీటాన్ని గెలుచుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే మిస్ వరల్డ్ కిరీటాన్ని ధరించక ముందు రెండేళ్ల పాటు ఒక ప్రైవేట్ కంపెనీలో ఫైనాన్సియల్ అనలిస్టుగా పనిచేసింది. ఆ తర్వాతే మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకున్న ఈమె తిరిగి ముంబైకి వచ్చేసిందట. ఇక అక్కడ ఏం చేయాలో తెలియక కొంతకాలం వర్క్ షాప్ చేస్తూ కెరియర్ కొనసాగించింది . కానీ 'దేవకీ నందన వాసుదేవ'సినిమాలో అవకాశం రావడంతో వెంటనే ముంబై నుండి హైదరాబాదు వచ్చేసి.. సినిమాల్లో ఎంట్రీ ఇచ్చినట్లు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తెలిపింది. అయితే తొలి సినిమా ఆశించినంత ఆడకపోయినా, తన లుక్స్‌తో,పెర్ఫామెన్స్ తో మెప్పించింది. ఇటీవల సంతోష్ శోభన్‌తో కలిసి నటించిన కపుల్ ఫ్రెండ్లీ సినిమా మానస కెరీర్‌ను మలుపు తిప్పింది. ఇందులో 'మిత్ర'గా ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఈ సినిమా సక్సెస్ మీట్ మరియు ఇంటర్వ్యూల్లో మానస చాలా సరదాగా మాట్లాడింది. యాంకర్ అడిగిన ఓ ప్రశ్నకు సమాధానమిస్తూ.. తనకు తెలుగు స్పష్టంగా వస్తుందని, తన మేనేజర్ పక్కా తెలంగాణ అని చెప్పింది. ట్రాఫిక్‌లో ఉన్నప్పుడు ఆయనకు కోపం వస్తే తిట్టే తిట్లను వింటూ, తనకు కూడా కొన్ని బ్యాడ్ వర్డ్స్' మాట్లాడటం వచ్చేసిందని నవ్వుతూ బయటపెట్టింది. పద్ధతిగా కనిపించే ఈ మిస్ ఇండియాలో ఇలాంటి మాస్ యాంగిల్ కూడా ఉందని తెలిసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో తెలుగు అమ్మాయిల కొరత చాలా ఉంది. శ్రీలీల వంటి వారు బిజీగా ఉన్నప్పటికీ, స్టార్ హీరోలకు జోడీగా నటించే సత్తా ఉన్న కొత్త ముఖాల కోసం మేకర్స్ వెతుకుతున్నారు. ఈ క్రమంలో మానస వారణాసికి మంచి ఛాన్స్ దొరికినట్లే కనిపిస్తోంది. పక్కా లోకల్ కావడం, అటు గ్లామర్ ఇటు పర్ఫార్మెన్స్ రెండూ ఉండటంతో దర్శకనిర్మాతల దృష్టి ఆమెపై పడింది. సంతోష్ శోభన్‌తోనే మరో సినిమా కూడా చేస్తున్నట్టు సమాచారం. తన కెరీర్‌ను పక్కాగా ప్లాన్ చేసుకుంటే, గ్లామర్ ప్రపంచంలో ఈ హైదరాబాదీ భామ లాంగ్ ఇన్నింగ్స్ ఆడటం ఖాయం.

## సముద్రపు దొంగ నిధి పెట్టెతో మనసు దోచిన గ్లోబల్ ఐకన్



ప్రియాంకా చోప్రా తన లేటెస్ట్ హాలీవుడ్ మూవీ -ది బ్లఫ్- ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉంది. ఈ ప్రచార కార్యక్రమంలో యాంజెల్ ని తలపించేలా ఎల్లో సారీ-గౌన్ లుక్ తో ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది. ఈ లాంగ్ గౌనులో పీసీ ఎంతో ముగ్ధ మనోహరంగా ఉంది. చేతిలో ఉన్న ఆ చిన్న ట్రెజర్ చెస్ట్ (నిధి పెట్టె) బ్యాగ్ అంతకంటే ఎక్కువ చర్చనీయాంశమైంది. దీనికి సంబంధించిన ఆసక్తికరమైన వివరాలు పరిశీలిస్తే ఈ బ్యాగ్ ఖరీదు అక్షరాలా ఆరు లక్షలు. ఈ బ్యాగ్ అమెరికన్ లగ్జరీ బ్రాండ్ జుడిత్ లీబర్ కు చెందింది. జుడీత్ విభిన్న ఆకృతుల్లో హ్యాండ్‌బ్యాగులు తయారు చేయడంలో ప్రసిద్ధి. దీని అసలు ధర 7,295 డాలర్లు. మన భారతీయ కరెన్సీలో దీని విలువ సుమారు రూ.6,63,623. ఇది చూడటానికి ఒక చిన్న నిధి పెట్టెలా ఉంటుంది. దీనిపై ఖరీదైన స్ఫటికాలు, రంగురంగుల రత్నాలు, ఇత్తడి ) హ్యాండిల్ ఉన్నాయి. దీనికి గుండె ఆకారంలో ఉండే ఒక చిన్న తాళం కూడా ఉండటం విశేషం. ఆ డ్రెస్ వెనుక అర్థం ఉంది. ప్రియాంక ఈ ఎల్లో సారీ-గౌన్ ధరించడానికి ఒక ప్రత్యేక కారణం ఉంది. ఇది పైరేట్ థీమ్ కి సంబంధించిన లుక్. ది బ్లఫ్ సినిమాలో ప్రియాంక ఎర్సెల్ బోడెన్ (బ్లడీ మేరీ) అనే ఒక శక్తివంతమైన సముద్రపు దొంగ పాత్రలో నటించింది. అందుకే ఆ పాత్రకు గుర్తుగా ఒక ట్రెజర్ చెస్ట్ బ్యాగ్‌ని ఎంచుకుంది. తన పాత్ర సినిమా ఆరంభంలో తల మీద దుప్పటి వేసుకుని కనిపిస్తుంది. ఆ లుక్‌ను రీ-క్రియేట్ చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా పసుపు రంగు గౌన్‌ను సారీ లాగా డిజైన్ చేయించుకుంది. దీనిని గౌరవ్ గుప్తా డిజైన్ చేసారు. ది బ్లఫ్ ఫిబ్రవరి 25 న నేరుగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. కథాంశం ఆసక్తికరం. 1800సం.లో నాటి కరేబియన్ దీవుల నేపథ్యంలో సాగే ఈ సినిమాలో ప్రియాంక తన కుటుంబాన్ని కాపాడుకునే మాజీ పైరేట్ క్వీన్‌గా కనిపించబోతోంది. రీసెంట్‌గా ఈ మూవీ ట్రైలర్ చూసిన మన దర్శక ధీరుడు రాజమౌళి ప్రియాంక నటనను -ఫైరీ పెర్ఫార్మెన్స్- అని ప్రశంసించారు. పీసీ ప్రస్తుతం రాజమౌళి - మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న -వారణాసి- సినిమాలో నటిస్తోంది. ఆమె హాలీవుడ్ యాక్షన్ లుక్ చూస్తుంటే రాజమౌళి సినిమాలో కూడా భారీ యాక్షన్ సీక్వెన్స్ లతో అదరగొట్టడం ఖాయమని అంచనా వేస్తున్నారు.

## శ్రీవిష్ణు వర్సెస్ శ్రీవిష్ణు.. బాక్సాఫీస్ క్లాష్ పై క్లారిటీ వచ్చేసింది!



టాలీవుడ్ హీరోలు ఒక్కోసారి వరుస సినిమాలతో బిజీగా ఉండటం మామూలే. కానీ ఒకే హీరో నటించిన రెండు సినిమాలు ఒకే రోజు థియేటర్లలోకి రావడం అనేది చాలా అరుదుగా జరుగుతుంది. ఇప్పుడు యంగ్ హీరో శ్రీవిష్ణు కెరీర్‌లో అలాంటి పరిస్థితి ఎదురైంది. అతను నటించిన మృత్యుంజయ్, విష్ణు విన్యాసం చిత్రాలు ఫిబ్రవరి 27న ఒకేసారి రిలీజ్ అవుతున్నాయంటూ సోషల్ మీడియాలో ఒక రేంజ్ లో చర్చ జరిగింది. దీనిపై శ్రీవిష్ణు రీసెంట్‌గా ప్రెస్ మీట్‌లో క్లారిటీ ఇచ్చారు. ఈవెంట్‌లో అడిగిన ప్రశ్నలకు శ్రీవిష్ణు తనదైన స్టైల్‌లో సమాధానం ఇచ్చారు. మీ స్టార్స్ అన్నీ బాగున్నాయా.. ఒకే రోజు రెండు సినిమాలు రిలీజ్ కావడం ఏంటి? అని అడిగిన ప్రశ్నకి ఆయన నవ్వుతూ బదులిచ్చారు. ఆ రెండు సినిమాలు ఒకే రోజు అయితే 100% రావడం లేదని కన్ఫర్మ్ చేశారు. ఈ విషయంలో రేపు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వస్తుందని చెబుతూ ఆ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు తెరదించారు.ఒకే హీరో నుంచి ఒకే వారం లేదా ఒకే రోజు రెండు సినిమాలు రావడం వల్ల థియేటర్ల పంపిణీ, షోల కేటాయింపులో చాలా ఇబ్బందులు ఉంటాయి. ఆ పెను ప్రమాదం అయితే ఇప్పుడు తప్పిందని శ్రీవిష్ణు సంతోషం వ్యక్తం చేశారు. కనీసం ఒక వారం గ్యాప్ లో కూడా ఈ రెండు సినిమాలు రావని, ఫ్యాన్స్ కన్ఫ్యూజ్ అవ్వాల్సిన అవసరం లేదని క్లియర్ గా చెప్పారు. దీంతో శ్రీవిష్ణు వర్సెస్ శ్రీవిష్ణు అంటూ జరుగుతున్న ప్రచారానికి బ్రేక్ పడింది.గతంలో నేచురల్ స్టార్ నాని కూడా ఇలాంటి క్లాష్ ని ఫేస్ చేశారు. 2015లో ఎవడే సుబ్రహ్మణ్యం, జెండా పై కపిరాజు ఒకే రోజు రిలీజ్ అయ్యాయి. అందులో ఎవడే సుబ్రహ్మణ్యం మంచి హిట్ కొట్టి నాని కెరీర్ ని మలుపు తిప్పింది. ఇప్పుడు శ్రీవిష్ణు కూడా అదే తరహాలో రిస్క్ తీసుకుంటున్నారేమో అని అందరూ అనుకున్నారు. కానీ ఆ సినిమాల మధ్య గ్యాప్ ఉంటుందని తెలియడంతో డిస్ట్రిబ్యూటర్లు కూడా ఊపిరి పీల్చుకున్నారు. శ్రీవిష్ణు ఎప్పుడూ తన కథల ఎంపికలో కొత్తగా ఆలోచిస్తుంటారు. మృత్యుంజయ్ సినిమా చాలా సీరియస్ గా, యాక్షన్ ప్యాక్డ్ గా ఉండబోతోంది. అదే సమయంలో విష్ణు విన్యాసం మాత్రం ఫుల్ లెంగ్త్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రాబోతోంది. ఇలా రెండు భిన్నమైన జానర్లలో సినిమాలు చేస్తుండటంతో ఆడియన్స్ లో కూడా మంచి బజ్ క్రియేట్ అయింది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .